19వ వసంతంలోకి
# చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
శుక్రవారం 16 మే 2025 పేజీలు : 8

## రైతులు కాలానికి అనుగుణంగా మారాలి

◆జగిత్యాలకు క్రిషి విజ్ఞాన కేంద్రం మంజూరు కృషి చేస్తున్నాం
◆జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 15 :** రైతులు కాలానికి అనుగుణంగా మారాలని, జగిత్యాలకు క్రిషి విజ్ఞాన కేంద్రం మంజూరు కృషి చేస్తున్నామని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. గురువారం జగిత్యాల మండలం కల్లెడ గ్రామంలో పొలాస వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అన్నదాతల అవగాహన కార్యక్రమానికి జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు విజ్ఞాన కేంద్రాన్ని కల్లెడలో ఏర్పాటుకు ప్రతిపాదన చేయాలని తన సహకారం ఉంటుందన్నారు. క్రిషి విజ్ఞాన కేంద్రం సైతం జగిత్యాలకు మంజూరు కోసం ఎంపీ అరవింద్ తో కలిసి కేంద్ర మంత్రులను కలవడం జరిగిందన్నారు. రైతులు కాలానికి అనుగుణంగా

2లో

## సరస్వతి పుష్కరాలలో పాల్గొనడం నా అదృష్టం

◆200 కోట్లతో కాళేశ్వరం ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయిస్తాం
◆శ్రీధర్ బాబుతోనే మంథని నియోజక వర్గం అభివృద్ధి
◆రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (కాళేశ్వరం)మే 15 :** సరస్వతి పుష్కరాల లో పుణ్య స్నానం చేస్తే పుణ్యం లభిస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.గురువారం సరస్వతి పుష్కరా లకు 4.12 నిమిషాలకు కాళేశ్వరం విచ్చేసిన ముఖ్యమంత్రి ఎం భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన టెంట్ సిటీని పరిశీలించారు.అనతరం 17అడుగుల ఏక శిలా సరస్వతిమాతా విగ్రహాన్ని ఆవిష్కరిం చారు.సరస్వతి ఘాట్ ను ప్రజలకు అంకితం చేశారు. తదుపరి పుష్కర స్నానం ఆచరించి కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని, శుభానందదేవిని, ప్రౌఢ సరస్వతి మాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనతరం సరస్వతి ఘాట్ లో పుష్కరాలపై భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నా హయంలో ఇలాంటి గొప్ప కార్యక్రమం నిర్వహించడం నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. రాష్ట్రంలో అయినా నదులను పూజించడం మన సంస్కృతి, సంప్రదాయమని తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని కోరడం జరిగిందిలని, మంథని నియోజకవర్గానికి పెద్ద చరిత్ర ఉన్నదని తెలిపారు. దేశ ఆర్థికాభివృద్ధికి ఆద్యుడు పివి నరసింహారావు మంథిని వాసి అన్నారు. ప్రపంచంలో మన దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి కృషి చేసిన పీవీ నరసింహారావు మంథని బిడ్డ, తదుపరి శ్రీపాదరావు ప్రాతినిధ్యం వహించారని అన్నారు. శ్రీపాద రావు సభను ఎంతో హుందాగా నడిపించారని తెలిపారు.రాష్ట్రంలో లక్షల కోట్లు విదేశీ, స్వదేశీ పెట్టు బడులను పెట్టించడం, ప్రైవేట్ రంగంలో వేల కోట్ల పెట్టు బడులను తేవడం రాష్ట్రం అభివృద్ధిలో శ్రీధర్ బాబు కృషి చాలా గొప్పదని అన్నారు. మంథని నియోజక వర్గ అభివృద్ధికి.నిరంతరం కష్ట పడే శ్రీధర్ బాబును ప్రజలే కాపాడు కోవాలన్నారు.ఆయన సేవలు రాష్ట్రం యావత్తు అవసరమని, ఆయన నియోజకవర్గ అభివృద్ధి కి తక్కువ సమయం కేటాయింపు చేసి రాష్ట్ర అభివృద్ధికి ఎక్కువ సమయం కేటాయించాలని తెలిపారు. శ్రీధర్ బాబు రోజుకు 18 గంటలు పని చేస్తున్నారని కొనియాడారు.కాళేశ్వరం అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ చేయాలని మంత్రి కోరారని, కానీ 100 కోట్లు కావాలని అడిగార నేను 200.కోట్లు ఇస్తానని ప్రముఖ పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. రాష్ట్రంలోనే కాళేశ్వరాన్ని గొప్పగా అభివృద్ధి చేయాడానికి వంద కాదు, రెండు వందల కోట్లు కేటాయించి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తా అన్నారు. గోదావరి, కృష్ణా పుష్కరాలను, సమ్మక్క సారాలమ్మ జాతరను ఘనంగా నిర్వహిస్తామని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తరుపున గ్రీన్ ఛానల్ లో నిధులు విడుదల చేస్తా అన్నారు. మంథని నియోజక వర్గం ప్రజలు అదృష్టంగా గర్వంగా ఫీలయ్యే నాయకుడు మంత్రి శ్రీధర్ బాబు అని, తప్ప కుండా మంథని నియోజక వర్గం అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. సరస్వతి పుష్కరాలు ఘనంగా నిర్వహించుటకు ఏర్పాట్లు చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను, ఇతర శాఖల అధికారులను అభినందించారు.



### ఇసుక అక్రమ రవాణాదారుల
## ముందస్తు బైండ్ ఓవర్

◆ఏ. నిరంజన్ రెడ్డి, కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్



**చురకలు ప్రతి నిధి,కరీంనగర్, మే, 15 :** గురువారం రోజున శుభం నగరలే, అసిస్టెంట్ సూపరింటెండెంట్ అఫ్ పోలీస్, కరీంనగర్ రూరల్ ఆదేశాలతో, ఏ. నిరంజన్ రెడ్డి, కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ నగునూర్, వల్లంపహాడ్, బొమ్మకల్, కరీంనగర్ తదితర ఏరియా లోని ఇసుక అక్రమ రవాణా దారులతో కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ నందు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతి ఉన్న రీచ్, క్వారీల నుండి ఇళ్ళు,ఇతరత్రా నిర్మాణాలకు ఇసుక ను కొనుగోలు చేయాలని సూచించారు. మానేరు పరివాహక ప్రాంతాల నుండి అక్రమంగా తరలించ బడుతున్న ఇసుకను కొనుగోలు చేయవద్దని చెప్పారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ రూరల్ మండల పరిధిలోని గ్రామస్థులతో పాటు పాటుగా గతంలో కేసులు నమోదైన యజమానులు, పాల్గొన్నారు. ఆ తరువాత గతంలో ట్రాక్ట ర్స్ లలో ఇసుక అక్రమ రవాణా చేసి కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైన వల్లంపహాడ్, నగునూర్, బొమ్మకల్ గ్రామం యు దుర్శేడ్ గ్రామస్తులు తొమ్మిది మందిని కరీంనగర్ రూరల్ మండల్ తహసీల్దార్ హాజరు పరిచి ఇక ముందు ఎలాంటి అక్రమ రవాణా చేపట్టకుండా ముందస్తుగా లక్ష రూపాయల పూచికత్తు పై బైండ్ ఓవర్ చేసినట్లు సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు.

### వలస కార్మికుల పిల్లలకు
## విజయవంతంగా విద్యా బోధన

◆వారిని చదువు వైపు దృష్టి మళ్లించాం
◆విద్యార్థుల ఆత్మీయ సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మే 15 :** జిల్లాలోని సుమారు 500 మంది వలస కార్మికుల పిల్లలకు ప్రత్యేక పాఠశాలల్లో విజయవంతంగా విద్యా బోధన పూర్తి చేయనున్నామని, కార్మికుల పిల్లలందరినీ చదువు వైపు ఆకర్షించామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.కలెక్టరేట్ ఆడిటోరియంలో వలస కార్మికుల పిల్లలు,ఉపాధ్యాయులు, యజమానుల తో గురువారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వలస కార్మికుల పిల్లలు చదువుకు దగ్గర అవ్వాలనే ఉద్దేశంతో ప్రత్యేక తరగతుల ద్వారా విద్యా బోధన చేయాలని నిర్ణయించామని అన్నారు. ఎంపిక చేసిన 16 పాఠశాలల్లో సుమారు 500 మంది విద్యార్థులకు ప్రత్యేక ఉపాధ్యాయుల ద్వారా గత ఫిబ్రవరి మొదటి వారం నుండి బోధిస్తున్నామని అన్నారు. ఇటుక బట్టి యజమానుల సహకారంతో వీరికి కావలసిన రవాణా సదుపాయం ఏర్పాటు చేశామని, యూనిఫామ్ అందించామని తెలిపారు.జిల్లా యంత్రాంగం తరఫున పిల్లలందరికీ ఆరోగ్య పరీక్షలు చేయించి అవసరమైన వ్యాక్సిన్

2లో

## రైతులు కాలానికి అనుగుణంగా మారాలి

**మొదటి పేజీ తరువాయి...** మారాలని, పంట మార్పిడి తో అత్యధిక దిగుబడి వచ్చి లాభాలు ఆర్జించవచ్చని, రైతులు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయడం వల్ల ఉపయోగం ఉంటుందన్నారు. నిత్యం ఫెర్టిలేజర్ ఎరువుల పై ఆధారపడటం వల్ల భూసారం దెబ్బతింటుందని, రైతులు శాస్త్రవేత్తల సలహాలు సూచనలు తీసుకోవడం వల్ల రైతులకు ఉపయోగం ఉంటుందన్నారు. వ్యవసాయంలో నూతన సాంకేతికత ఉపయోగం పెరిగిందని, రైతులు ఆవిధంగా ఆలోచన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పీజేటిఏయు వైస్ చాన్సలర్ జానయ్య, ఏడి ఆర్ శ్రీలత, ఏడి సైద నాయక్,జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్,శ్యాం,స్వాతి, ఏడిఏ తిరుపతి నాయక్,బలరాం, వ్యవసాయ అధికారులు,రైతులు,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వలస కార్మికుల పిల్లలకు విజయవంతంగా విద్యా బోధన

**మొదటి పేజీ తరువాయి...**ఇప్పించామని అన్నారు. డెంటిస్ట్ ద్వారా వైద్య పరీక్షలు చేయిం చామని చెప్పారు. ఒరిస్సా కార్మికుల పిల్లల కోసం ఒరిస్సా నుండి పుస్తకాలు తెప్పించి ఇచ్చామని అన్నారు. బ్యాగు స్టేషనరీ, పుస్తకాలు అందజేశామని తెలిపారు. పౌష్టికాహారంతో కూడిన భోజనం అందజేశామని అన్నారు. స్వీయ రక్షణ శిక్షణ కూడా ఇచ్చామని తెలిపారు.వృత్తి నిబద్ధత, అంకితభావం తో ఉపాధ్యాయులు వీరికి చక్కని విద్యా బోధన అందించారని అన్నారు. అందువల్ల పిల్లలకు పాఠశాల పట్ల, విద్య పట్ల ఇష్టం పెరిగిందని తెలిపారు. వీరు భవిష్యత్తులో వారి రాష్ట్రాలకు వెళ్లిన తర్వాత కూడా చదువుపై దృష్టి ఉంచే అవకాశం ఉందని అన్నారు. ఇక్కడ కొద్దికాలంలోనే వారు చక్కటి విద్యను అభ్యసించారని, పూర్తిస్థాయిలో, పూర్తి విద్యా సంవత్సరం చదువు కొనసాగిస్తే భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో రాణించే అవకాశం ఉందని పేర్కొన్నారు. యజమానులు, తల్లిదండ్రులు ఈ దిశగా వారిని ప్రోత్సహించాలని సూచించారు. ఈనెల 24 వరకు తరగతులు ఈ పిల్లలకు కొనసాగుతాయని, చివరి పరీక్ష నిర్వహించి ప్రగతి పత్రాలు అందజేస్తామని తెలిపారు.అనంతరం యజమానులకు సర్టిఫికెట్ అందజేశారు. ఉపాధ్యాయులను సన్మానించారు. వలస కార్మికుల పాఠశాల పిల్లల నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు, నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు, జిల్లా సైన్స్ ఆఫీసర్ జైపాల్ రెడ్డి, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, గంగాధర మండల విద్యాధికారి ఏనుగు ప్రభాకర్ రావు, ఇటుక బట్టి యజమానుల సంఘం అధ్యక్షులు హరిచంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

**జింకల పార్క్ సందర్శన**

వలస కార్మికుల పిల్లలతో నిర్వహించిన సమావేశం అనంతరం వారిని విద్యా శాఖ అధికారులు జింకల పార్కు, ఉజ్వల పార్క్ సందర్శనకు తీసుకెళ్లారు. పిల్లలు ఉత్సాహంతో పార్కులో ఉల్లాసంగా గడిపారు.

## ఘనంగా అంజన్ కుమార్ జన్మదిన వేడుకలు





**చురకలు ప్రతినిధి,కరీంనగర్ మే 15** : కాంగ్రెస్ మైనార్టీ సెల్ నాయకులు, 4వ డివిజన్ అధ్యక్షుడు మహమ్మద్ సర్వర్ ఖాన్ ఆధ్వర్యంలో నాకా చౌరస్తా వద్ద కేక్ కట్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా సర్వర్ ఖాన్ మాట్లాడుతూ ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షునిగా యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలక కార్యకర్తగా పనిచేస్తూ నేడు పిసిసి కార్యదర్శిగా పార్టీకి సేవలందిస్తున్న వైద్యుల అంజన్ కుమార్ మున్ముందు మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని వారికి ఆ భగవంతుడు ఆయురారోగ్యాలను అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని నేటి యువతకు మార్గదర్శకులుగా స్ఫూర్తిదాయకులుగా ఉన్నటువంటి అంజన్ కుమార్ ఇలాంటి మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని ఆశిస్తున్నామని నేతలు పేర్కొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో ఘనంగా పుష్కరాలు

**-కాశీలో మాదిరిగా హారతి**

**-రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (కాళేశ్వరం) మే 15 :** రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి దేవాదాయ శాఖ మంత్రి ప్రత్యేక కృషి వల్ల ఈ రోజు పుష్కరాలను అంగ రంగ వైభవంగా నిర్వహించుకుంటున్నామని అన్నారు. మొట్టమొదటి సారి కాశిలో ఏవిధంగా హారతి ఇస్తారో సరస్వతి హారతి కాళేశ్వరంలో చేయాలని ముఖ్యమంత్రి సూచన మేరకు కాశి నుండి పండితులను ప్రత్యేకంగా రప్పించడం జరిగిందని అన్నారు. భక్తుల సౌకర్యార్థం టెంట్ సిటీ కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.అన్ని శాఖల సమన్వయంతో రాబోవు 11 రోజుల పాటు జరిగే పుష్కరాలను విజయ వంతంగా నిర్వహించ బోతున్నామని అన్నారు. మాదవానంద సరస్వతి సూచన మేరకు దేవాలయాల పవిత్రను కాపాడాలని కోరారు.ముఖ్య మంత్రి సూచనల మేరకు ఈరోజు కాళేశ్వరం లో సరస్వతి పుష్కరాలను నిర్వహిస్తున్నామని, పెద్ద చరిత్ర కలిగిన కాళేశ్వరానికి మాస్టర్ ప్లాన్ ద్వారా నిధులు కేటాయించాలని కోరారు. గోదావరి పుష్కరాలకు ఏర్పాట్లు చేయాలని సీఎంను కోరారు.మారుమూల ప్రాంతం అయిన కాళేశ్వరం టూరిజం హబ్ గా అభివృద్ధి చేయాలని కోరారు.20 సంవత్సరాల కాలంలో పెండింగ్ ఉన్న చిన్న కాళేశ్వర ప్రాజెక్ట్ పనుల ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ వల్ల విజయ వంతంగా నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, మళ్ళీ ఒక్క సారి ప్రాజెక్ట్ ప్రారంభోత్సవానికి రావాలని కోరుతున్నామని తెలిపారు. తన తండ్రి శ్రీపాదరావు ఆశయాల మేరకు నియోజక వర్గం అభివృద్ధి చేస్తున్నామని,సీఎం ప్రత్యేక చొరవతో ఇంకా అభివృద్ధి చేస్తామని తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో 3 కోట్ల రూపాయలుతో బస్టాండ్ నిర్మాణానికి నిధులు విడుదల చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.

**దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ**

పుష్కరాలను అంగరంగ వైభవంగా జరగాలని గొప్ప సంకల్పంతో ఈరోజు పుష్కరాలను నిర్వహించుకుంటున్నామని తెలిపారు. దేశంలో ఇతర రాష్ట్రాలు తెలంగాణను చూస్తున్నాయని,గతంలో ఎన్నడు లేని విధంగా గోదావరి హారతి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ముఖ్య ల్మంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక కృషి వల్ల భక్తుల సౌకర్యార్థం సరస్వతి పుష్కరాలకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. దేవాదాయశాఖ తో పాటు ఇతర శాఖల అధికారులు ఎంతో గొప్పగా ఏర్పాట్లు చేశారని అభినందించారు.తెలంగాణ రాష్ట్రంలో సరస్వతి పుష్కరాలను గగనంగా నిర్వహించి కుంటున్నామని, ఇదే స్ఫూర్తితోరాబోయే రోజుల్లో వచ్చే గోదావరి, ప్రాణహిత , కృష్ణ పుష్కరాలు, మేడారం జాతరలను ఘనంగా నిర్వహించబోతున్నామని అన్నారు. భక్తుల వేసవి దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తగా ఉండాలని గోదావరి పరిసరాల్లో భక్తులు స్నానాలు చేసి వ్యర్థాలను గోదావరిలోను, పరిసరాల్లో వేయకుండా పరిశుభ్రత పాటించాలని కోరారు.అధికారులు మిగిలిన 111 జరగబోయే కార్యక్రమాలను నిబద్ధతతో పని చేసి పుష్కరాలను విజయవంతం చేయాలని.సూచించారు. భక్తుల పుష్కర స్నానం చేసి క్షేమంగా ఇంటికి చేరుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.ఇంత పెద్ద పెద్ద ఎత్తున పుష్కరాలకు ఏర్పాట్లు చేసిన అధికారులను అభినందించారు.

**రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ**

రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొట్టమొదటి సారిగా ఈ రోజు ఇంత ఘనంగా సరస్వతి పుష్కరాలు నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. దేశ ప్రజల సంక్షేమాన్ని, రాష్ట్ర ప్రజల క్షేమాన్ని కాంక్షించి ఈ పుష్కరాలను నిర్వహించడం శుభ సూచకమని అన్నారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకున్న ఈ పుష్కరాలను ఘనంగా నిర్వహించడానికి కృషి చేసిన ముఖ్య మంత్రి ధన్యవాదాలు తెలిపారు.

**రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ**

మహాకాళీ, మహాలక్ష్మీ కటాక్షాలతో తెలంగాణ రాష్ట్రంలో సరస్వతి కటాక్షంతో మంచి విద్యను విద్యార్థులను అందించాలని సరస్వతి అమ్మ వారి కటాక్షం ఉండాలని కోరుతూ ఎంత పెద్ద ఎత్తున పుష్కరాలకు ఏర్పాట్లు చేసిన ముఖ్య మంత్రి గారికి ధన్యవాదాలు తెలుపారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా ఏర్పాట్లు చేసిన అధికారులకు అభి నందనలు తెలిపారు.ఈ కార్యక్రమా ల్లో ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, లక్ష్మణ్, శాసన సభ్యులు మక్కడ్ ఠాకూర్, నాగరాజు, గండ్ర సత్యనారాయణరావు, మక్కన్ సింగ్,దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, సమాచార శాఖ ప్రత్యేక కమిషనర్ వినయ్ క్రిష్ణా రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, దేవాదాయ శాఖ డైరెక్టర్ వెంకట్ రావు, ఎస్పి కిరణ్ ఖరే తదితరులు పాల్గొన్నారు .కాశీ పండితులు 45 నిమిషాల పాటు నిర్వహించిన సరస్వతి నవరత్న హారతి కార్యక్రమాన్ని వీక్షించారు.ఈ సందర్భం గా పేల్చిన బాణాసంచా ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.











# వేతనాలు,పెన్షన్లు రాక గ్రంధాలయ సిబ్బంది ఇబ్బందులు



**చురకలు విలేకరి,జగిత్యాల మే 15** : చాలీ చాలని వేతనాలతో,పెన్షన్ డబ్బులతో కాలం వెళ్లదీస్తున్న గ్రంధాలయ సంస్థ ఉద్యోగులకు వేతనాలు, పెన్షనర్లకు పెన్షన్ డబ్బులు గత 2 నెలల నుంచి రాక కుటుంబ పోషణ భారంగా మారిందని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.గురువారం జిల్లా కేంద్రం లోని పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో జిల్లా గ్రంధాలయ సంస్థ ఉద్యోగుల,పెన్షనర్ల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రతి నెల సక్రమంగా వేతనాలు రాక పోవడంతో గ్రంధాలయ సంస్థల ఉద్యోగులు, పెన్షనర్లు నిత్యావసర సరుకుల కోసం,వైద్య సేవల కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి ఉందన్నారు.మీ వేతనాలు,పెన్షన్లు వస్తాయని నమ్మకం మాకు లేదని అప్పులు ,అరువు దొరక్క పస్థులు ఉండాల్సిన దయనీయ పరిస్థితిలో గ్రంధాలయ సంస్థ ఉద్యోగులు,పెన్షనర్లు కొట్టుమిట్టాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే గ్రంధాలయ సంస్థల ఉద్యోగులకు రెండు మాసాల వేతనాలు, పెన్షనర్లకు పెన్షన్ డబ్బులు చెల్లించాలని డిమాండ్ తో రాష్ట్ర ఆర్ధికమంత్రి భట్టి విక్రమార్క కు,రాష్ట్ర గ్రంధాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్ లకు ఫ్యాక్స్ ద్వారా వినతిపత్రం హరి ఆశోక్ కుమార్ పంపారు .ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్,ఉపాధ్యక్షుడు వెల్ముల ప్రకాష్ రావు,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, ఆర్గనైజింగ్ కార్యదర్శి కే.సత్యనారాయణ,నాయకులు నీలగిరి జగదీశ్వర్ రావు,కే.మధుసూదన్ రావు,తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శపాఠశాల ఆహ్వానం పలుకుతోంది

**-ఇంటర్ ప్రవేశాలు షురూ**
**-ఆన్ లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ**
**-ఈనెల 20 వరకు గడువు**
**-జిల్లాలో 13 మోడల్ స్కూళ్లు**
**-బాలికలకు హాస్టల్ వసతి**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల/ ఇబ్రహీంపట్నం మే 15** : ఇంటర్ ఇంగ్లిష్ మీడియంలో చదవాలనుకునే గ్రామీణ విద్యార్థులకు ఆదర్శ పాఠశాలలు ఓ వరం 2025-26 విద్యా సంవత్సరానికి ఇంటర్ లో ప్రవేశాలకు ఈ నెల 5 నుంచి 20వ తేదీ వరకు ఆన్లైన్ లో దరఖాస్తుల స్వీకరణకు నోటిఫికేషన్ వెలువడింది. పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించిన గ్రామీణ విద్యార్థులకు ఇది సువర్ణావకాశం.

**జిల్లాలో 13 ఆదర్శ పాఠశాలలు..**

జిల్లాలో కండ్లపల్లి (జగిత్యాల), గొల్లపల్లి, మగ్గిడి (ధర్మపురి), మల్లాపూర్, ఇబ్రహీంపట్నం, కథలాపూర్,కల్లూర్(కోరుట్ల), నూకపెల్లి(మల్యాల, పెగడపల్లి,ఇటిక్యాల (రాయికల్), కుమ్మరిపల్లి (వెల్గటూర్), కొడిమ్యాల, మేడిపల్లితో కలిపి మొత్తం 13 ఆదర్శపాఠశాలలు ఉన్నాయి. ప్రతి పాఠశాలలో ఎంపీసీ,బైపీసీ, సీఈసీ, ఎంఈసీ గ్రూపుల్లో ప్రవేశాలకు ధరఖాస్తులు స్వీకరించనున్నారు. గ్రూపునకు 40మంది విద్యార్థుల చొప్పున ప్రతీ పాఠశాలలో 160 మందికి అవకాశం కల్పిస్తారు. ఆయా మండలాలు,సమీప మండలాల విద్యార్థులకు ఇది మంచి అవకాశం.

**ఈనెల 20 వరకు గడువు...**

ఆదర్శ పాఠశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలోప్రవేశానికి ఈ నెల 5 నుంచి 20 వరకు ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలి. ఇంటర్ విద్యతో పాటుఎంసెట్, నీట్, సీఏ, సీపీటీ కోచింగ్ ఇస్తారు.ఉచితంగా పాఠ్యపుస్తకాలు, స్కూల్ డ్రెస్ లు అందజేస్తారు. ఆసక్తిగల విద్యార్థులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేయవచ్చు.ఈ నెల 22 నుండి 26 వరకు దరఖాస్తులు పరిశీలించి, ఎంపికైనవారి జాబితాను పాఠశాలల్లో ప్రదర్శిస్తారు. ఈ నెల 27 ఎంపికైన విద్యార్థుల విద్యార్హత ధ్రువపత్రాలను పరిశీలించి ప్రవేశాలు కల్పించనున్నారు. జూన్ 02 నుంచి తరగతులు ప్రారంభమవుతాయి.

**బాలికలకు హాస్టల్ సౌకర్యం..**

జిల్లాలోని 13 ఆదర్శ పాఠశాలల్లో చదువుతున్న బాలికలకు మాత్రమే హాస్టల్ సౌకర్యం ఉంది. హాస్టల్లో 9, 10 తరగతులతో పాటు ఇంటర్ ప్రథమ,ద్వితీయ సంవత్సరం చదువుతున్న వంద మంది విద్యార్థులకు మాత్రమే అవకాశం ఉంది.హాస్టల్ కనీసం 3 కిలోమీటర్ల కన్నా దూరంగా ఉండేవారు మాత్రమే అర్హులు.

**విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి...**

**ఇల్లెందుల ప్రభాకర్ ,ప్రిన్సిపాల్, మోడల్ స్కూల్, ఇబ్రహింపట్నం....**

ఆదర్శ పాఠశాలల్లో నాణ్యమైన విద్య,ఇంటర్ విద్యార్థినులకు హాస్టల్ వసతి కల్పిస్తున్నాం. మిగిలిన సీట్లల్లో మిగతా తరగతులకు చెందిన విద్యార్థినులకు హాస్టల్ వసతి కల్పిస్తున్నాం. నాణ్యమైన విద్య,చక్కని క్రమశిక్షణ, మెరుగైన ఫలితాలతో ముందంజలో ఉన్న ఆదర్శ పాఠశాలల్లో చేర్పించేందుకు తల్లిదండ్రులు ఉత్సాహం చూపిస్తున్నారు.విద్యార్థులు, తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలి.



# నిత్యావసరాల అందజేత



**చురకలు విలేకరి, మెట్ పల్లి, మే 15 :** మెట్ పల్లి పట్టణంలోని చావిడి ప్రాంతానికి చెందిన బేతం హరీష్, మెట్టు రాజ్యం ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాలకు ఫ్రెండ్స్ చారిటేబుల్ ట్రస్టు సభ్యులు అండగా నిలిచారు. గురువారం బాధిత కుటుంబాలకు 25 కిలోల బియ్యంతో పాటు నిత్యావసరాలను అందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు అధ్యక్షుడు సుర్గి శ్రీనివాస్, సభ్యులు కంబ సురేష్, మణిదీప్, సన్నీ, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## 7వ వార్డులోని సమస్యలను పరిష్కరించాలి



**చురకలు విలేకరి, మెట్ పల్లి, మే 15 :** మెట్ పల్లి పట్టణంలోని 7వ వార్డులోని సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అబ్దుల్ జాకీర్ మున్సిపల్ కమిషనర్ టి.మోహన్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా అబ్దుల్ జాకీర్ మాట్లాడుతూ వార్డులో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్థం ఉందని, సిసి రోడ్డు ధ్వంసమయ్యాయని,ఈ సమస్యలను త్వరగా పరిష్కరించాలని వినతిపత్రంలో కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఖయ్యూం, నిసార్, ఆసీఫ్, సైఫ్ ఆలీ తదితరులు పాల్గొన్నారు.

## వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన అదనపు కలెక్టర్



**చురకలు విలేకరి, జగిత్యాల, మే 15 :** జగిత్యాల జిల్లాలోని మైనార్టీ గురుకుల విద్యాసంస్థల్లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని జగిత్యాల అడిషనల్ కలెక్టర్ బి.ఎస్ లత అన్నారు. ఈ సందర్భంగా ప్రవేశాలకు సంబంధించిన ప్రచార వాల్ పోస్టర్ ను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మైనార్టీ గురుకుల విద్యాసంస్థల్లో 5వ తరగతి, ఇంటర్ ఫస్టియర్ ప్రవేశాలకు దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైందని, మైనార్టీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ప్రైవేట్ విద్యాసంస్థలకు ధీటుగా గురుకుల విద్యాసంస్థల్లో మెరుగైన వసతులు, విద్యాబోధన అందిస్తున్నట్లు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎండబ్ల్యూఓ చిత్రు, ఆర్ఎల్సీ డాక్టర్ రాజేందర్, కళాశాల ప్రిన్సిపాల్ మహేందర్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



**చురకలు విలేకరి, మల్లాపూర్, మే 15 :** మండలంలోని గొర్రెపల్లి గ్రామానికి చెందిన మాదం నాగరాజు అనే వ్యక్తి ఇటీవల ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి మరణించాడు. వారి కుటుంబ సభ్యులను బుధవారం అఖిల భారత యాదవ మహాసభ సంఘం నాయకులు పరమర్శించడంతో పాటు, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాన్ని సంఘం తరపున ఆదుకుంటామని హామీ కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సంఘ గంగారాజం యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ధనరేకుల సంతోష్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు బండ మల్లేష్, కార్యవర్గ సభ్యులు బండారి వెంకటేష్, జిల్లా యూత్ అధ్యక్షులు రేబ్బటి రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోళ్లను వేగవంతం చేయాలి



**చురకలు విలేకరి, ధర్మపురి, మే 15 :** వరి ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని కోరట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు.గురువారం మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలోని వారి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు, ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ కొనుగోళ్ల విషయంలో రైతలకు ఎలాంటి ఇబ్బందులు కలిగించవద్దని,కొనుగోలు చేసిన వెంటనే మిల్లులకు తరలించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు హరీష్ గౌడ్, తిమ్మాపూర్ సింగల్ విండో చైర్మన్ సాయిని సత్యనారాయణ, పోడేటి దేవయ్య, బోండ్ల పోచమల్, కర్రే చుక్కయ్య, రైతులు కొనుగోలు కేంద్ర నిర్వాహకులు , తదితరులు పాల్గొన్నారు.

# అభయాంజనేయస్వామి ఆలయ వార్షిక మహోత్సవం

**చురకలు విలేకరి, కోరుట్ల, మే 15 :** కోరుట్ల మండలంలోని కల్లూరు గ్రామంలో ఉదయం నుండి అభయాంజనేయ స్వామి వారి ఆలయంలో పదవ వార్షికోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలిశాభిషేకం నవగ్రహ సూర్య, ఆదిదేవతలఉత్తోపాటు ఆలయం లో నెలకొన్నటువంటి అభయాంజనేయ స్వామి వారికి అర్చనలు అభిషేకములు తీర్థప్రసాదములు ప్రధాన అర్చకులు



నారంభట్ల భరద్వాజ పంతులు నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని గంద్ర కేశవరావు దంపతులు నిర్వహించడం జరిగిందని గ్రామ మాజీ సర్పంచ్ వన తడుపుల అంజయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ డాక్టర్ రఘు నిత్య సాయి హాస్పిటల్, సురభి నవీన్, రుద్ర శ్రీనివాస్, యాదగిరి, కోటగిరి రామ్, కే శేఖర్ మల్లయ్య కిషన్,మాజీ ఉపసర్పంచ్ రాకేష్ కోటగిరి భూమయ్య, కిషన్, సల్ల మధు, శ్రీజ, శైలజ, జగన్, తదితరులు పాల్గొన్నారు.

# 20న జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

**-ఏఐటి యు సి జిల్లా ఉపాధ్యక్షుడు భూమేశ్వర్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 15 :** ఈనెల 20 న జరిగే దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలనీ ఏ ఐ టీయూసి జిల్లాఉపాధ్యక్షులు ఇరుగురాల భూమేశ్వర్ కార్మిక వర్గ శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం పెగడపల్లి మండల కేంద్రంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వాల్పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం ఇరుగురాల భూమేశ్వర్ మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్వాతంత్రంకు ముందు సాధించుకున్న 44 చట్టాలను నాలుగు లేబర్ కోడులుగావిభజించి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా చట్టాలు మారుస్తూ కేంద్ర ప్రభుత్వం కార్మిక



ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తుం దని ప్రజల జీవనోపాధిపై దాడి చేస్తుందన్నారు. ఐదు సంవత్సరాలకు ఒకసారి కనీస వేతనాలు చట్టాలను మారుస్తూ కనీస వేతన జీవోను మారుస్తూ పెంపుదల చేయాల్సింది పోగ ఎనిమిది గంటల పని దినాలకు బదులుగా 12 గంటల విధానాన్ని తీసుకొస్తున్నారన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని జాతీయ ప్రయోజనాలకు వ్యతిరేకంగా కార్పొరేట్ శక్తులకు అనుకూల విధానాలను అవలంబిస్తుం దన్నారు. కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని ఎన్నికలకు ముందు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈపీఎఫ్ పథకం కింద రిటైర్ అయిన కార్మికులకు కనీసం పెన్షన్ 9వేలు ఇవ్వాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 12 సార్లు జాతీయ సంఘాలు సమ్మె చేయడం జరిగిందన్నారు. అయినా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ఉందన్నారు. కేంద్రంలో ఉన్నటువంటి జాతీయ సంఘాలు ఏఐటీయూసీ, సిఐటియు, హెచ్ఎంఎస్, ఐఎఫ్టియు, బి ఆర్ టి యు సంఘాలు ఉమ్మడిగా సమ్మెకు పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంఘాలు ఫెడరేషన్లు అసోసియేషన్లు జాతీయ సమ్మెలో పాల్గొంటున్న అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు శనిగారపు ప్రవీణ్, మండల కన్వీనర్ రాచర్ల సురేష్, సిగిరి రాజ్ కుమార్, ఆత్మకూరి రాజేష్, బొమ్మనశంకర్, కల్లేపల్లి సుధాకర్, తడగొండ అంజి, రావుట్ల స్వామి, కుంటల రాజయ్య,వద్లూరి రవి, బండ పల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సింగారంలో దర్శవాలీ ఉరుసు ఉత్సవాలు

**-దర్శావాలీ దర్గాను దర్శించుకున్న రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీ , సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్, గ్రంధాలయాల చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ మాజీ టేస్కాబ్ చైర్మన్ రవీందర్రావు**

**-భక్తులను అలరించిన ముంబాయికి చెందిన కవాలి కళాకారులు**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మే 15 :** కుల మతాలకు అతీతంగా ప్రతి ఏటా నిర్వహించబడే రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం సింగారం గ్రామ శివారులో గుట్టపై వెలిసిన దర్శావాలీ (దర్శావుల గుట్ట ) పై ఉర్సు ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవాలలో ప్రధానమైన గంధోత్సవం గురువారం ముస్లిం సాంప్రదాయ బద్ధంగా ఎల్లారెడ్డిపేట



మండల కేంద్రంలోని తమ ఇంటి నుంచి నిర్వాహకులు కాంట్రాక్టర్ అజీజ్ భాయి అత్యంత పవిత్రంగా పకీర్ల కవాలి మేల తాళాలతో భారీ ఊరేగింపు మధ్య తీసుకొచ్చిన గంధాన్ని ఎల్లారెడ్డిపేట నారాయణపూర్ మీదుగా సింగారం గ్రామ ప్రధాన వీధుల గుండా పోలీస్ బందోబస్తు మధ్య గుట్టపై ఉన్న దర్శావలీ కి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఊరేగింపులో భారత దేశ పటం తో ఏర్పాటుచేసిన శకటం భారత జెండా ఎంతో ఆకర్షణగా నిలిచింది. అనంతరం గుట్టపై ఉన్న దర్శా వలీ దర్గా సమాధిపై పూలతో అలంకరించి ముస్లిం మత పెద్దలు నమాజ్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు, ఈ ప్రాంత అభివృద్ధికి కుల మత బేధాలు లేకుండా ప్రతి ఒక్కరు చల్లంగా ఉం డాలని ప్రార్థనలు చేశారు. ముస్లిం మత పెద్దలు ముజా ఫర్ల సమక్షంలో గంధంతో ప్రత్యేక పూజలు చేశారు, గంధం అందుకోడానికి అక్కడికి వచ్చిన భక్తులు పెద్ద ఎత్తున ఎగబడ్డారు. ఈ గందోత్సవంలో తదితరులు పాల్గొన్నా రు. ప్రతి ఏటా నిర్వాకులు షేక్ అజీజ్ భాయి తన సొంత ఖర్చులతో దర్శావళి గుట్ట వద్ద ప్రతి ఏటా రెండు రోజుల పాటు ఉరుసు ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తారు. పెద్ద ఎత్తున రెండు రోజులపాటు జరిగే ఈ ఉరుసు ఉత్సవాలకు ముంబై, హైదరాబాద్ నిజామాబాద్ కరీంనగర్ కామారెడ్డి, సిరిసిల్ల సిద్దిపేట తదితర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున ముస్లింలు మత పెద్దలతో పాటు చుట్టుప్రకల గ్రామాల కు చెందిన హిందువులు సైతం కుల మతాలకు అతీతంగా పాల్గొంటారు. ఈ ఉరుసు ఉత్సవాలకు వివిధ ప్రాంతాల నుంచి హాజరయ్యే భక్తులకు రెండు రోజులపాటు భోజన వసతులు కనీస సౌకర్యాలు నిర్వాహకులు అజీజ్ భాయి ఆధ్వర్యంలో కల్పించగా సింగారం గ్రామానికి చెందిన ముస్లిం హిందు వులు యూత్ సభ్యులు స్వచ్ఛందంగా పాల్గొని వాలంటీర్లుగా పనిచేస్తారు. అజీజ్ భాయి పిలుపుమేరకు రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ అజ్మతుల్లా హూసేనీ సిరిసిల్ల శాసనసభ్యులు కేటీ రామారావు, గ్రంథాలయాల చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మాజీ టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్రావు ,పాల్గొని దర్శావళి దర్గాను దర్శించుకు న్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్ పార్టీ బిజెపి, ముస్లిం మైనార్టీ కమిటీ ప్రతినిధులు పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నా రు. ఉర్సు ఉత్సవాలలో పాల్గొన్న వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులను ముంబైకి చెందిన కవాలి కళాకారులు ఎంతగానో ఆకట్టుకున్నారు, దర్శావళీ దర్గా వద్ద ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎల్లారెడ్డిపేట పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు,

## సమ్మర్ క్యాంపు ముగింపు




**చురకలు విలేకరి, బీర్ పూర్, మే 15 :** జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు సమ్మర్ క్యాంపును జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బీర్పూర్ 15 రోజులపాటు నిర్వహించగా, గురువారం ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ క్యాంపులో కోకో, వాలీబాల్, యోగ, ఫైన్ ఆర్ట్స్, కరాటే అథ్లెటిక్స్ పై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి మండల క్రీడాకారుల నుండి విశేష స్పందన లభించింది. క్రీడాకారులకు ఉదయం అల్పాహారం అందించారు. ముగింపు సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీపీ మసర్తి రమేష్, మాజీ సర్పంచ్ ఘర్షకుర్తి శిల్ప రమేష్, హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నాగభూషణం, కాంప్లెక్స్ సీనియర్ ఉపాధ్యాయులు లక్ష్మీ నరసయ్య, పీడీలు లక్ష్మణ్, అంజయ్య , ఉపాధ్యాయులు రవి , సిఆర్పి సురేష్, పీఈటి రాకేష్, కరాటే మాస్టర్ ప్రవీణ్, క్రీడాకారులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పదోన్నతి శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 15 :** జిల్లా ఆర్మ్ రిజర్వ్ విభాగం లో హెడ్ కానిస్టేబుల్స్ గా విధులు నిర్వహించి అసిస్టెంట్ రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొందిన జాదవ్ గోకుల్ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ను గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ ఏఆర్ఎస్ఐ పదోన్నతి స్టార్ చిహ్నాన్ని అలంకరించి పదోన్నతి శుభాకాంక్షలు తెలిపారు. పెరిగిన బాధ్యత ను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో అదనపు ఎస్పి భీమ్ రావు , రిజర్వు సబ్ ఇన్స్పెక్టర్ రమేష్ పాల్గొన్నారు.

## మందుబాబుకు జైలుశిక్ష

**చురకలు విలేకరి, జగిత్యాల, మే 15 :** జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని ఉప్పుమడుగు గ్రామానికి చెందిన అల్లపు వెంకట నర్సయ్య మద్యం సేవించి వాహనం నడుపుతూ పోలీసులకు పట్టుబడ్డాడు. గురువారం రాయికల్ ఎస్ఐ సుధీర్ అతనిని కోర్టు ప్రవేశపెట్టగా న్యాయమూర్తి కరుణాకర్ ఒక్క రోజు జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సుధీర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలను తప్పక పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడితే చర్యలు తప్పవన్నారు.

## ఎమ్మెల్యేకు వినతి



**చురకలు విలేకరి, జగిత్యాల, మే 15 :** జగిత్యాల జిల్లా స్వచ్ఛ భారత్ ఔట్ సోర్సింగ్ డ్రైవర్స్ అసోసియేషన్ సభ్యులు గురువారం జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు నెలకు రూ.20 వేల వేతనం చెల్లించాల్సి ఉండగా, రూ.16వేల వేతనాన్ని చెల్లిస్తున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. తమకు యధావిధిగారూ.20 వేల వేతనం చెల్లించేలా కృషి చేయాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్వచ్ఛ భారత్ ఔట్ సోర్సింగ్ డ్రైవర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ పండుగ ఏర్పాట్లను ఘనంగా చేయాలి

**-మున్సిపల్ కమిషనర్‌కు ఎంఐఎం నేతల వినతి**





**చురకలు విలేకరి,కరీంనగర్, మే 15 :** వచ్చే నెల జూన్ 7వ తేదీన జరుపుకునే బక్రీద్ ఈదుల్ అజ్జ పండుగ ఏర్పాట్లను మున్సిపల్ కార్పోరేషన్ ద్వారా ఘనంగా చేయాలని నగర మున్సిపల్ కమిషనర్ ఛాహత్ బాజ్ పాయ్‌కు,ఎంఐఎం నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఎంఐఎం మాజీ కార్పొరేటర్లు,నేతలు గురువారం వినతిపత్రం అందజేశారు.ఈసందర్భం గా సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ ఎంఐఎం పార్టీ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు ఈ వినతి పత్రాలు ఇచ్చినట్లు పేర్కొన్నారు. పవిత్ర బక్రీద్ మాసంలో ఖుర్బానీ బలి ఇచ్చే జంతువులలో ఆవులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాల న్నారు.బక్రీద్ నమాజ్ చేసుకునేందుకు వీలుగా ఈద్గాల వద్ద నమాజ్ చేసే స్థలాన్నీ పరిశుభ్రంగా ఉంచాలని, ప్రస్తుతం ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న దృష్ట్యా టెంట్లను సౌకర్యం కల్పించాల న్నారు.వృద్ధులకు కుర్చీలను ఏర్పాటు చేయాలన్నారు. ఖుర్బానీ అయ్యాక, పశు వ్యర్థాలను తరలించేందుకు మున్సిపల్ కార్పోరేషన్ ద్వారా అదనపు ట్రాక్టర్లను మూడు రోజుల పాటు ముస్లిం కాలనీల్లో అందుబాటులో ఉంచాలన్నారు. బ్లీచింగ్ పౌడర్ ను ముస్లిం కాలనీల్లో ఇంటింటికి పంపిణీ చేయాలన్నారు.ఈకార్యక్రమం లో ఎంఐఎం నగర ప్రధాన కార్యదర్శి సయ్యద్ బర్కత్ అలీ, జాయింట్ సెక్రటరీ ఆతిన, ఖాజా, కోశాధికారి ఇబ్రహీం, మాజీ కార్పొరేటర్లు శర్ఫుద్దీన్, అలిబాబా, మాజిద్ హుస్సేన్, నాయకులు అబ్దుల్ సమీ, అసిమ్, అబ్దుల్లా ఖాన్, అల్మాస్ పాల్గొన్నారు.

# గోరక్షకుల ముసుగులో చట్టాన్ని అతిక్రమించే వారిపై చర్యలు తీసుకోండి

**-ఖుర్బానీ కోసం సర్టిఫైడ్ జంతువులను కొనుగోలు చేయండి**
**-వారసంతలో ఆవులు విక్రయించకుండా జాగ్రత్తలు చేపట్టండి**
**-కలెక్టర్, సీపీలకు ఎంఐఎం నగర అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్ వినతి**



**చురకలు విలేకరి,కరీంనగర్, మే 15 :** గోరక్షకుల ముసుగులో చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని,కావాలని దాష్టీకాన్ని ప్రదర్శించే వారిపై.. కఠిన చర్యలు తీసుకోవాలని.. ఈదుల్ అజ్జ బక్రీద్ పండుగ నిర్వహణకై సహకరించాలని, ఎంఐఎం నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్.. ఎంఐఎం మాజీ కార్పొరేటర్లు, నాయకులు గురువారం ఎంఐఎం పార్టీ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతికి,గౌష్ ఆలంలను వారి కార్యాలయాల్లో కలిసి వినతిపత్రములు అందజేశారు. ఈసందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ బక్రీద్ లో ఖుర్బానీ ఇచ్చే జంతువుల్లో ఆవులు, చిన్న చిన్న దూడలు వంటివి లేకుండా జాగ్రత్తలు వహించాలని.. వెటర్నరీ డాక్టర్లు ధృవీకరించిన సర్టిఫైడ్ జంతువులను మాత్రమే కొనుగోలు చేయాలని,వారసంతల్లో ఆవులు వెళ్లకుండా ఈ బక్రీద్ మాసం సందర్భం గా జిల్లా అధికార యంత్రాంగం చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఖుర్బానీ కోసం ఆరోగ్య కరమైన జంతువులు ఉండేట్లు చూసుకోవాలని, చట్ట పరిధిలో ఉండి పండుగ జరుపుకోవాలని, చట్టాన్ని అతిక్రమించే పనులు చేయొద్దని, శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ముస్లిం సమాజానికి పిలుపునిచ్చారు. జంతువులు రవాణా చేస్తున్నప్పుడు పోలీసులు ఆపితే వారికి సహకరించాలని,గోరక్షకుల ముసుగులో దుండగులు ఆపినచో తక్షణమే 100కు కాల్ చేయాలని, సమీపంలో ఉన్న పోలీసు స్టేషన్ కు సమాచారం అందించాలని కోరారు. గోరక్షకుల ముసుగులో చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే అల్లరి మూకలపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు. ముస్లింల పరంగా తాము ప్రభుత్వానికి, పోలీసులకు ఎల్లవేళలా సహకారం అందిస్తామని వినతిపత్రం లో పేర్కొన్నారు. కానీ గోరక్షకుల ముసుగులో చట్టాన్ని చేతుల్లో తీసుకొని సోషల్ మీడియాలో అభూత కల్పనలు కల్పితాలు సృష్టించి, గొడవలకు కారణమయ్యే వారిపై, ప్రశాంతమైన వాతావరణాన్ని చెడగొట్టే మూకల కదలికలపై నిఘా పెట్టి, నియంత్రించాలని, గోరక్షకుల ముసుగులో అనవసరంగా రాద్ధాంతం చేస్తే వారికి తమ వైపు నుండి గట్టి గుణపాఠం చెబుదామని హెచ్చరించారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో ఎంఐఎం ప్రధాన కార్యదర్శి బర్కత్ అలీ, జాయింట్ సెక్రటరీలు అతిన, ఖాజా, మాజీ కార్పొరేటర్లు శర్ఫుద్దీన్, అలిబాబా, కోశాధికారి ఇబ్రహీం, నాయకులు అబ్దుల్లా అసిమ్, అబ్దుల్ సమీ, మాజిద్ హుస్సేన్, అల్మాస్, అబ్దుల్లా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# అమెరికాలో తైక్వాండో క్రీడలో రాణిస్తున్న మంథని వాసి

**-ఒలంపిక్స్‌లో పాల్గొనడమే నా లక్ష్యం**
**-తైక్వాండో క్రీడాకారిణి వరహాల ఆరిణి**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 15 :** అంతర్జాతీయ క్రీడల్లో మంచి పేరున్న తైక్వాండో క్రీడలో అమెరికాలోని నార్త్ కరోనియాలో స్థిరపడిన మంథని వాసి వరహాల ఆరిణి మంచి గుర్తింపు సాధించడం విశేషం. ఈ క్రీడ దక్షిణ కొరియాలో ఎంతో ప్రాముఖ్యత సాధించి నేడు ప్రపంచ క్రీడల్లో ఎందరో క్రీడాకారులను ఆకర్షిస్తున్న క్రీడగా ఇది ఒలింపిక్స్ లో కూడా ప్రవేశ పెట్టడం జరిగింది. ఈ సందర్భంగా వరహాల ఆరిణి మాట్లాడుతూ మూడు సంవత్సరాల నుంచి తైక్వాండో నేర్చుకుంటున్నానని, తైక్వాండో శరీరానికి చాలా మంచిదని తెలిపారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు కర్రసాము ఎంత ముఖ్యమైనదో క్రీడనో, ఇతర దేశాలలో మార్షల్ ఆర్ట్స్ అంతే ముఖ్యమైన క్రీడా అని ఆమె పేర్కొన్నారు. తైక్వాండో చేస్తే మన శరీరం ఆరోగ్యంగా ఉంటుందని తైక్వాండో అన్నది ఒక ఒలింపిక్ స్పోర్ట్ ఈవెంట్ గా ప్రవేశపెట్టడం జరిగింద న్నారు. చాలా సేపు కూర్చుంటే, కాళ్ళకు మంచిది కాదని అందుకే తైక్వాండో చేస్తే మన వివిధ శరీర భాగాలకు మంచిదని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. తైక్వాండో దక్షిణ కొరియాలో పుట్టిన క్రీడ అని నేను ప్రపంచ వ్యాప్తంగా ఎంతో గుర్తింపు కలిగిందని ఆమె వెల్లడించారు. తైక్వాండో లో మాకు కిక్స్, పంచెస్, పుమ్సె లతో పాటు మాకు రోజు వ్యాయామాలు చేయిస్తున్నారని ఆమె తెలిపారు. మూడు సంవత్సరాల నుంచి తైక్వాండో నేర్చు కుంటున్నానని తైక్వాండో శరీరానికి, ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరంగా ఆమె తెలిపారు.తైక్వాండో చేస్తే మన శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. తైక్వాండో లో కిక్స్, పంచెస్, పుమ్సె లతో పాటు మాకు రోజు వ్యాయామాలలో పూర్తిస్థాయి శిక్షణ పొందుతున్నా నన్నారు. ఇంకా ఈ క్రీడలో ఎన్నో నైపుణ్యాలను పూర్తిస్థాయిలో శిక్షణ పొందిన తర్వాత ఒలింపిక్స్ లో పాల్గొనే ఆకాంక్ష ను ఆమె వ్యక్తం చేశారు. ఆరిణి క్రీడల్లో మంచి పేరు పెట్టదు తీసుకురావాలని ఈ ప్రాంత ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ సమావేశం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మే 15 :** రాచర్ల బొప్పాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ శ్రీ సాబేరా బేగం గౌస్ అధ్యక్షతన గురువారం సమావేశం జరిగింది.ఈ కార్యక్రమంలో వడ్ల కొలగోలు కేంద్రాలు, మిషన్స్, కాంటాలు మార్కెట్ కమిటీ అభివృద్ధి అంశాల గురించి కులంకుశంగా చర్చించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గుండాడి రామ్ రెడ్డి, కెడిసిసి బ్యాంక్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి , మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,కొంగరి కృష్ణ రెడ్డి , మేడిపల్లి రవీందర్ , మర్రి నారాయణరెడ్డి , శెట్టిపల్లి బాలయ్య ,గణపతి ,సూడిది రాజేందర్, మేండే శ్రీనివాస్ యాదవ్ , గంట లక్ష్మీ, పొన్నాల తిరుపతి రెడ్డి , సత్యం రెడ్డి, జంగా శ్రీకాంత్ రెడ్డి, ఏఎంసి అదికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## జనగణనలో మున్నూరు కాపుల లెక్క పక్కా తేల్చాలి

**-ముకాస రాష్ట్ర మాజీ అధ్యక్షులు కొండ దేవయ్య**




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 15 :** కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా జనగణనతో పాటు చేపట్టబోయే కులగణనలో తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపుల లెక్క పక్కా తేల్చాలని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర తాజా మాజీ అధ్యక్షులు కొండ దేవయ్య అన్నారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో గురువారం మీడియాతో మాట్లాడుతూ తెలంగాణలో దాదాపు 40 లక్షల వరకు ఉన్న మున్నూరు కాపు జనాభా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేసిన కులగననలో తగ్గిందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర చేపట్టే కులగణనలో మున్నూరు కాపులు సర్వే సందర్భంగా వారి పేర్ల చివరన పటేల్ అని తప్పకుండా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఇప్పటి వరకు మన సంఘంలో కొందరు మున్నూరు కాపులు కానీ వారు కూడా పదవుల్లో ఉండి పెత్తనం చెలాయిస్తున్నారని, ఇక అలా జరగకుండా కేవలం మున్నూరు కాపుల బలాన్ని చాటాలని అన్నారు. ఏ పార్టీలు అధికారంలో ఉన్నా మున్నూరు కాపులకు అన్యాయమే జరుగుతోందని అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఏర్పాటు చేసిన మున్నూరు కాపు కార్పోరేషన్ కు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రతి జిల్లా కేంద్రంలో మున్నూరు కాపు సంఘం భవనాల నిర్మాణానికి నిధులు ఇస్తూ 2 ఎకరాల చొప్పున స్థలం కేటాయించాలని కోరారు. మున్నూరు కాపుల రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలంటే మన బలం, సత్తా చాటాలని అవసరముందన్నారు. మన వాటాను దక్కించుకోవడానికి గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు అవగాహణ సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. ఇందులో భాగంగా గ్రామ స్థాయిలో సంఘం అధ్యక్ష, కార్యదర్శులకు ఓటు హక్కు కల్పించి రాష్ట్ర స్థాయిలో ప్రజాస్వామ్య బద్ధంగా ఓట్ల ద్వారా రాష్ట్ర కమిటీ నియామకానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పెంట రాజేష్, నాయకులు తూముల శ్రీనివాస్, కొప్పుల మహేష్, కందుకూరి అంజయ్య, దండె వెంకటేశ్వర్లు, దొడ్ల మహేందర్, సాయి, బైరెడ్డి సాగర్, ఆకుల సాంబ, జొన్నల రవి, ఆకుల రాజిరెడ్డి, ఆడప లక్ష్మన్, బత్తుల రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**చురకలు విలేకరి, బీర్ పూర్, మే 15 :** బీర్ పూర్ మండలంలోని తుంగూర్ గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుడిసె జితేందర్ యాదవ్ పంపిణీ చేశారు. ఈ సందర్బంగా గ్రామానికి చెందిన వెన్న లతకు రూ. 30 వేల, పాముల అక్షయ్ కు రూ. 21,500 విలువ గల చెక్కులను అందించారు. చెక్కుల మంజూరుకు కృషి చేసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ పూదూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధికి మారుపేరు

**-పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి) మే 15 :** అభివృద్ధికి మారుపేరు కాంగ్రెస్ ప్రభుత్వం అని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. గురువారం 43.30 లక్షల రూపాయల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. పెద్దపల్లి పట్టణంలో జిల్లా కలెక్టర్ నిధులతో ఐ.టి.ఐ కళాశాలలో కాంపౌండ్ వాల్ మరియు గ్రౌండ్ నుండి డ్రైనేజీ నిర్మాణం 16.30,000/- రూపాయలతో మరియు 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా పట్టణంలోని గవర్నమెంట్ హాస్పిటల్ పక్కన నూతన పబ్లిక్ టాయిలెట్స్ మరియు ఎల్లమ్మ గుండమ్మ చెరువు పై నూతన పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణం కోసం 27,00,000/- రూపాయలతో స్థానిక నాయకులతో మరియు అధికారులతో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు శంకుస్థాపన చేశారు. ముందుగా పెద్దపల్లి ఐటిఐ కళాశాలలో నూతనంగా నిర్మిస్తున్న అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ని సందర్శించి జరుగుతున్న పనులను పరిశీలించిన అనంతరం కాసేపు విద్యార్థులతో ఎమ్మెల్యే విజయరమణారావు ముచ్చటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ...పెద్దపల్లి ఐటిఐ కళాశాలలో కాంపౌండ్ వాల్ నిర్మాణం మరియు సీసీ డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని అలాగే ఐటిఐ వాకర్స్ అసోసియేషన్ వారి విజ్ఞప్తి మేరకు త్వరలోనే వాకింగ్ ట్రాక్ మరియు చుట్టూ విద్యుత్ దీపాలు అన్ని సౌకర్యాలు త్వరలోనే ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రభుత్వ హాస్పిటల్ వద్ద నిత్యం వచ్చే ప్రజల దృష్ట్యా పబ్లిక్ టాయిలెట్ అలాగే మినీ ట్యాంక్ బండ్ పై వచ్చే ప్రజల సౌకర్యార్థం అక్కడ కూడా పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించడం జరుగుతుందని పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి అడగగానే నిధులు కేటాయిస్తున్నటువంటి గౌరవనీయులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పెద్దపల్లి పట్టణ ప్రజల తరపున ప్రత్యేక ధన్య వాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. ఐటీఐ మైదానంలో నూతనంగా 8 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేసిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ కూడా త్వరలోనే ప్రారంభోత్సవం చేసుకోవడం జరుగు తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ మరియు ఐ.టి.ఐ ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి మున్సిపల్ సిబ్బంది మరియు మాజీ కౌన్సిలర్లు , కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా

**-100 కంపెనీలు ... 3 వేల ఉద్యోగ అవకాశాలు**

**-నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి**

**-సీఎండీ ఎన్. బలరామ్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (సింగరేణి భవన్) మే 15 :** సింగరేణి ప్రాంత నిరుద్యోగ యువతకు వివిధ ప్రైవేట్ కంపెనీలలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం రామగుండం 1 ఏరియా గోదావరిఖని లో వచ్చే ఆదివారం (మే 18) న సింగరేణి ఆధ్వర్యంలో మెగా ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు సింగరేణి ఛైర్మన్ మరియు ఎండీ శ్రీ ఎన్. బలరామ్ గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ మెగా జాబ్ మేళాలో హైదరాబాద్ ప్రాంతానికి చెందిన సుమారు 100 ప్రైవేటు సంస్థల లో వివిధ విభాగాల్లో 3 వేల ఖాళీలు భర్తీ కోసం ఎంపిక జరుగుతుందన్నారు . నిరుద్యోగ యువత హైదరాబాద్ లాంటి నగరాలకు వెళ్లి ఉద్యోగాల కోసం ప్రయత్నాలు చేయడం వ్యయ ప్రయాసలతో కూడుకుని ఉంటోందని, ఈ నేపథ్యంలో పలు కంపెనీల ప్రతినిధులతో మాట్లాడి స్థానికంగా ఉద్యోగ మేళాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. దీనిని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఇటువంటి జాబ్ మేళాలు ఇకపై ఇతర ఏరియాలలో కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. సింగరేణి సంస్థ లో ఉద్యోగ నియామకాలతో పాటు, నిరుద్యోగ యువత అందరికీ ఏదో ఒక ఉపాధి లేదా ఉద్యోగం కల్పించడం కోసం ఈ తరహా కార్యక్రమాలను సింగరేణి సంస్థ స్వచ్ఛందంగా చేపడు తుందని , ఈ అవకాశాలను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సింగరేణి సంస్థ సింగరేణి ప్రాంత నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను ఇప్పటికే మందమర్రి, రామగుండం-1, భూపాలపల్లి ఏరియాలలో ప్రారంభించామని ఇతర ఏరియాలలో కూడా త్వరలో ప్రారంభిస్తున్నామన్నారు. యువతలో నైపుణ్యాలు పెంచడమే కాకుండా వారికి ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు వీలుగా జాబ్ మేళాలను కూడా ఏర్పాటు చేయిస్తున్నట్లు వివరించారు.

# బక్రీద్ పండుగ సందర్భంగా ఆవులను కుర్బాని ఇవ్వకూడదు

**-ఉమ్మడి జిల్లాల మస్జిద్ ఈద్గా కబ్రిస్తాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షుల అసోసియేషన్ అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్**



**చురకలు విలేఖరి,హుజురాబాద్, మే, 15 :** బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు ఇచ్చే కుర్బానీలో ఆవులను ఆవు దూడే జింకలు ఇలాంటి పశువులను ఎట్టి పరిస్థితుల్లో బక్రీద్ పండుగ కుర్బాని సందర్భంగా కుర్బానీ ఇవ్వకూడదు కుర్బాని ఇచ్చేవారు గొర్రెపోతు గొర్రె మేక దున్నపోతు లాంటి పశువులను ముస్లిం సోదరులు కుర్బానీ ఇవ్వచ్చు కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వాలు బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు ఎట్టి పరిస్థితిలో ఆవులను ఆవు దూడలను జింకలను ఎట్టి పరిస్థితుల్లో కూడా కుర్బానీ ఇవ్వకూడదు ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలను అనుసరించి ప్రతి ఒక్కరు పని చేయాలి చట్టాలను గౌరవించవలసిన బాధ్యత ప్రతి పౌరుడిది కనుక మనము సంవత్సరానికి ఒక్కసారి బక్రీద్ పండుగ సందర్భంగా కుర్బానీ ఇవ్వవలసిన జంతువులు దున్నపోతు మేకపోతు మేక ఇలాంటి పశువులను తప్ప వేరే పశువులను ఎట్టి పరిస్థితుల్లో కుర్బానీలో వాడవద్దని కరీంనగర్ ఉమ్మడి జిల్లాల మస్జిద్ ఈద్గా కబ్రిస్తాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షుల అసోసియేషన్ అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ముస్లిం ప్రజలకు విజ్ఞప్తి చేశారు కుర్బానీలో ఇస్తున్న జంతువులను పశువర్ధక శాఖ డాక్టర్ చే ధృవీకరణ పత్రం తీసుకున్న తర్వాతనే అలాంటి జంతువు నే కుర్బానీ ఇవ్వాలి ముస్లిం సోదరులు దున్నపోతులను మేకలను మేకపోతులను ఎక్కడి నుండైనా రవాణా చేసి తీసుకొని వస్తున్న సందర్భంలో పోలీస్ శాఖ వారు ఆ వాహనాన్ని ఆపు అన్నప్పుడు ఆపి మీ దగ్గర ఉన్న కొనుగోలు చేసిన ధృవీకరణ పత్రాలు పోలీస్ శాఖ వారికి చూపెట్టిన తర్వాతనే వారు వెళ్ళు అన్నప్పుడే అక్కడి నుండి మీయొక్క వాహనాన్ని తీసుకొని బయలుదేరాలి పోలీస్ వారిని ప్రతి ఒక్కరు గౌరవించాలి చట్టాన్ని ప్రతి ఒక్కరు సహకరించాలి పోలీస్ శాఖ వారు ఏదైనా ఆదేశాలు జారీ చేసినచో ఆదేశాలను అనుసరించి పని చేయాలి ప్రతి ఒక్కరు మీరు పశువులను కొనుగోలు చేసేటప్పుడు తప్పకుండా ఆ రైతు వద్ద నుండి మరియు మార్కెట్ వారి వద్ద నుండి రసీదులు తప్పకుండా పొందాలి కానీ ఎట్టి పరిస్థితుల్లో బక్రీద్ పండుగ సందర్భంగా ఏ ప్రాంతం నుండి కానీ ఎక్కడి నుండి కానీ ఏ వాహనం లో ఆవులను కొనుగోలు చేయకూడదు వాహనములో రవాణా కూడా చేయొద్దు ప్రతి ఒక్క ముస్లిం సోదరునికి మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు ప్రభుత్వానికి పోలీస్ శాఖకు ప్రతి ఒక్కరు సహకరించాలి మీకేమైనా ఎవరైనా ఇబ్బంది పెట్టినచో మీరు వెంటనే 100 కు కాల్ చేసి పోలీస్ శాఖకు సమాచారం ఇవ్వాలి బక్రీద్ పండుగ ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎటువంటి అవచన సంఘటనలు జరగనట్టు చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది అని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ముస్లిం ప్రజలకు విజ్ఞప్తి చేశారు తెలంగాణ రాష్ట్రంలో బక్రీద్ పండుగ సందర్భంగా హిందూ క్రైస్తవులు సిక్కులు ముస్లింలు అందరం కలిసి ఒకరికి ఒకరు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు చెప్పుకుంటూ అలాయి బలాయి చేసుకుంటూ గంగా జమున తహసిబ్ కొనసాగించాలి అని ముస్లిం సోదరులకు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు పశువులను కుర్బానీ ఇచ్చిన తర్వాత ఎటువంటి చెత్త రక్తం గాని ఎటువంటి పశువు కడుపులో ఉన్న పెంటా కానీ అలాంటివి మురికి కాలువలో వేయకూడదు అవి అన్ని జమ చేసుకొని గ్రామం అవుతల ఎక్కడైనా ఒక బొంద తవ్వి అక్కడ పారేయాలి అన్ని వాడలు బక్రీద్ పండుగ సందర్భంగా పరిశుభ్రత ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంటుంది అని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ తెలియజేశారు

# నరసింహ స్వామి హుండీ ఆదాయం లెక్కింపు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 15 :** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని కిలా వనపర్తి గ్రామంలో ఇటీవల జరిగిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆలయ హుండీ ఆదాయం 9,20,521 వచ్చినట్లు ఆలయ కమిటీ చైర్మన్ పోలు దాసరి సంతోష్ ఆలయ కార్య నిర్వహణ అధికారి కోసన కాంత రెడ్డి ఇటీవల స్వామివారిబ్రహ్మోత్సవాల్లో భాగంగా రథోత్సవం జరగగా ఈ హుండీ ఆదాయం వచ్చినట్లు పేర్కొన్నారు. ఇందులో హుండీ ద్వారా 5,12,461 రూపాయలు వేలంపాట ద్వారా 3 లక్షల 47 వేల రూపాయలు టిక్కెట్ల ద్వారా 61,0 60 రూపాయలు మొత్తం 9,20,521 రావడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ పరిశీలకులు సత్యనారాయణ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. జాతరను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు అని చైర్మన్ తో పాటు ఈవో తెలిపారు.

# సి ఓ ఇ బాలురను క్యాంపస్ నుండి తరలిస్తే ఆందోళనలు చేపడతాం

**-టిజిపిఏ రాష్ట్ర కమిటి డిమాండ్**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మే 15 :** 2006 లో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ప్రగతిశీల గురుకుల విద్యాలయాలు మూడింటిని ఏర్పాటు చేయగా ఆంధ్రప్రదేశ్కు ఒకటి తెలంగాణకు రెండు కేటాయించగా దక్షిణ తెలంగాణ హైదరాబాద్ గౌలిదొడ్డి బాల, బాలికలు ఉత్తర తెలంగాణ లో కరీంనగర్ జిల్లా లోని తిమ్మాపూర్ మండలం అలుగునూర్ లో సి ఓ ఇ బాల, బాలికలకు కేటాయించగా నాటి నుండి నేటి వరకు కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా సి ఓ ఇ విద్యాలయం విద్యార్థులు నీట్, ఎంసెట్, ఐఐటి, ఎన్ఐటి లా లోనే కాకుండా అన్ని రంగాలలో ఉన్నతంగా తీర్చిదిద్దిన ఘనత అలుగునూర్ సిఓఇ విద్యా సంస్థలది అని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్ (ప్రభు) మాట్లాడుతూ అత్యుత్తమ ఫలితాలు సాధించిన సి ఓ ఇ అల్గునూరు లో చదువుతున్న బాలురను వేరు వేరు జనరల్ గురుకులాలకు పంపించే కుట్రను తీవ్రంగా ఖండించారు. అట్టి నిర్ణయాన్ని గురుకులాల కార్యదర్శి అలుగు వర్షిని వెంటనే వెనక్కి తీసుకొని అలుగునూర్ గురుకులాన్ని విద్యార్థిని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పై విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లే దిశగా తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ టి జి పి ఏ బుధవారం కరీంనగర్ కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. అలుగునూర్ సి ఓ ఇ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి కి గురువారం సమావేశం అయి నాటి నుండి నేటి వరకు బాల, బాలికలు ఒకే క్యాంపస్ లో ఉన్నత విద్యలను అభ్యసించే విధంగానే చర్యలు చేపట్టాలని వినతి పత్రం అందజేశారు. బాలురను యధాతథంగా ఉంచాలని లేనిచో టి జి పి ఏ ఆధ్వర్యం లో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టి జి పి ఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుడిసె పవన్ కుమార్,రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర నిజ నిర్ధారణ కమిటి కన్వీనర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జీ దార మధు, రాష్ట్ర విజ్ఞం ఫండ్ వింగ్ కన్వీనర్ కన్నూరిశ్రీశైలం, సిరిసిల్ల జిల్లా ఇంచార్జి నగునూరి చందు, పేరెంట్స్ కాశిపేట శ్రీకాంత్, సంపత్, శేఖర్, పాఠశాల మరియు కళాశాల సి ఓ ఇ తల్లితండ్రులు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికుల రక్షణ, భద్రత అందరి బాధ్యత

**-డీఆర్డీఓ శేషాద్రి**
**-ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం**




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 15 :** గ్రామాల్లో పరిశుభ్రత నెలకొల్పడానికి రేయింబవళ్ళు శ్రమిస్తున్న పారిశుధ్య కార్మికుల రక్షణ, భద్రత, గౌరవం కాపాడాల్సిన బాధ్యత అందరి పై ఉందని డీఆర్డీఓ శేషాద్రిపేర్కొన్నారు. యూనిసెఫ్ - స్వచభారత్ సమన్వయం తో లిపారిశుధ్య కార్మికుల రక్షణ, భద్రత, గౌరవం, అనే అంశంపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లో జిల్లాలోని ఆయా మండలాల ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించగా, డీఆర్డీఓ శేషాద్రి హాజరై మాట్లాడారు. గ్రామాల్లో చెత్త నిర్వహణ, సేంద్రీయ ఎరువు తయారీ, తదితర అంశాలపై పనిచేస్తున్న పారిశుధ్య కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఉద్ఘాటించారు. పారిశుధ్య కార్మికులకు పరిశుభ్రమైన, ఆహ్లాదకర మైన, ఇష్టమైన రీతిలో పని చేసేందుకు సరైన వాతావరణం ఏర్పాటు చేయాలని యూనిసెఫ్ శిక్షకుడు ఫణీంద్ర తెలిపారు. పారిశుధ్య కార్మికులకు బీమా సౌకర్యం కల్పిం చాలని, తరచుగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, రక్షణ కవచాలు ఇచ్చి వాడేలా అవగాహన కల్పించాలని సూచించారు. దీంతో కార్మికుల, వారి కుటుంబ సభ్యుల భద్రతకు చేయూత ఇస్తుందని యూనిసెఫ్ సమన్వయకర్త కిషన్ స్వామి తెలిపారు. ప్రతి ఇంటి స్థాయిలో తడి, పొడి చెత్త వేరు, కంపోస్ట్ షెడ్ల వినియోగం, ఎరువు తయారీ, చెత్త నుంచి సంపద తయారీ తదితర అంశాలపై స్వచ్ఛభారత్ శిక్షకుడు రమేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో సామూహిక ఇంకుడు గుంతలు, పైప్ కంపోస్ట్ పద్ధతులు, విజయగాథల పై సిరిసిల్ల స్వచ్ఛ భారత్ కో ఆర్డినేటర్ సురేష్ తెలిపారు. అనంతరం ఉత్తమ సేవలు అందిస్తున్న జిల్లాలోని పలువురు పారిశుధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీఎల్పీఓ నరేష్, ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులు, కార్మికులు, ఎస్బీఎం కన్సల్టెంట్ ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల మహా చెండి యాగం విజయవంతం చేయండి

**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ మే 15 :** తిమ్మాపూర్ మండల కేంద్రంలోని తపాల నరసింహస్వామి ఆలయంలో కరీంనగర్ జిల్లా చైర్మన్ కనకం కుమార స్వామి ఆధ్వర్యంలో మహా చండీయాగం పత్రిక యాగం తేదీలను కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ గారు ఎడ్ల జోగి రెడ్డి గారు హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ గారు మాట్లడుతూ మరియు రాష్ట్ర నాయకులు మానకొండూరు నియోజకవర్గం ఇంచార్జ్ జోగి రెడ్డి గారు మాట్లాడుతూ జూన్ 14,15,రోజున తెలంగాణ ఉద్యమకారుల మహా చండియాగం నిర్వహించడం జరుగుతుంది. ఉద్యమకారుల లక్ష్యం సిద్ధించాలని ఉద్యమకారుల కుటుంబాలు ఆయురారోగ్యాలతో సిరి సంపదలతో విరసిల్లలని అమ్మ వారి ఆశీస్సులతొ ఈ కార్యక్రమం విజయవంతం కావాలని దేవి దేవతల ఆశీర్వాదంతో కార్యక్రమం మొదలు పెట్టడం జరుగుతుందని 33 జిల్లాల తెలంగాణ ఉద్యమకారులు అనేక సంఘాల కుల సంఘాల ప్రజాసంఘాల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలంగాణ ఉద్యమకారులకు మంచి జరగాలనే ఉద్దేశంతో ఈ బృహత్తరమైన కార్యక్రమానికి మానకొండూరు నియోజకవర్గం తిమ్మాపూర్ మండలం తపాల నరసింహస్వామి దేవస్థానం వేదిక కావడం మా అదృష్టమని కనీవినీ ఎరుగని రీతిలో మహా చండీయాగం నిర్వహించడం జరుగుతుంది ఈ యొక్క కార్యక్రమంలో తెలంగాణ ప్రజలు ఉద్యమకారులు బాగా కాబోతున్నారని ఈ యొక్క కార్యక్రమం విజయవంతం కావాలని దేవి దేవతలను మనస్ఫూర్తిగా కోరుకోవడం జరుగుతుంది అని జూన్ 14,15 వ తేదీల్లోఈ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర పోతు జ్యోతి రెడ్డి ఐలా ప్రసన్న కరీంనగర్ మహిళా అధ్యక్షురాలు ఉమారాణి, మాధవి నాయకులు రవీందర్ రెడ్డి జగిత్యాల జిల్లా చైర్మన్ జవాజి శంకర్ తిమ్మాపూర్ మండలం అధ్యక్షులు భూమా సదనందం, తాటిపల్లి శెంకర్ వస్తాదుల సదానందం పెరక శ్రీనివాస్ వాపురెడ్డి నర్సింగరావు హైద్రాబాద్ జిల్లా అధ్యక్షులు గుండు దయానంద్ జానకిరెడ్డి మున్నా వినోద్ తదితరులు పాల్గొన్నారు.



# దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేద్దాం

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 15 :** దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేద్దామని సింగరేణి కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. మే 20వ తేదీన ఒక్కరోజు దేశవ్యాప్త సమ్మెలో భాగంగా ఆర్.జి.3 బ్రాంచ్ సెక్రటరీ ఎం ఆర్ సి రెడ్డి అధ్యక్షతన అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని జేఏసీ ఆధ్వర్యంలో గురువారంఉదయం 7:00 లకు ఓసిపి-2 గనీలో గేట్ మీటింగ్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటియుసి డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సారయ్య ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి సి ఐ టి యు జిల్లా కార్యదర్శి ముత్యంరావు టీబీజీకేఎస్ అధ్యక్షులు మిర్యాల రాజి రెడ్డి హాజరు కావడం జరిగింది . వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక కర్షేక వ్యతిరేక విధానాలకు మరియు



నాలుగు లేబర్ కోడ్ ల రద్దు చేయాలి అన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారము సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి అని డిమాండ్ చేశారు. సింగరేణికి చెల్లించాల్సిన అప్పు సుమారు 40 వేల కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించాలి అని పేర్కొన్నారు. బొగ్గు తీసే పనుల్లో పర్మనెంట్ కార్మికులనే నియమించాలి అని స్పష్టం చేశారు. నూతన బొగ్గు గనులు వెంటనే ఏర్పాటు చేయాలి అని డిమాండ్ చేశారు. ఇలా మరెన్నో కార్మికుల హక్కులు కాల రాస్తున్న బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా మే 20 తారీకున దేశవ్యాప్త సమ్మెలో అందరు పాల్గొనాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన అన్ని యూనియన్లకు సంబంధించిన ఆఫీస్ బేరర్స్, ఏ ఎల్ పి పిట్ సెక్రటరీ గంగాధర్ , ఓసిపి టు ఫిట్ సెక్రెటరీ వెంకట్ స్వామి , బేస్ వర్క్ షాప్ పిట్ సెక్రటరీ ఏ పోశం జి ఎం చర్చల కమిటీ ప్రతినిధులు, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్, సేఫ్టీ మరియు వర్క్ కమిటీ మెంబర్స్, మరియు నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేసిన ప్రతి ఒక్క కార్మికునికి కార్యకర్తకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**చురకలు విలేకరి, మెట్ పల్లి, మే 15 :** ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ టి.మోహన్ అన్నారు. గురువారం మెట్ పల్లి పట్టణం లోని మెయిన్ డ్రైనేజీ పూడికతీత పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాబోయే వర్షకాలాన్ని దృష్టిలో ఉంచుకోని మెయిన్ డ్రైనేజి పూడికతీత పనులను చేపడుతున్నామని, ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను మురికి కాలువల్లో వేయవద్దని సూచించారు. చెత్తను ప్రతి రోజు తమ ఇంటి వద్దకు వస్తున్న మున్సిపల్ వాహనాలకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, నిజాం, అశోక్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పరామర్శ



**చురకలు విలేకరి, జగిత్యాల, మే 15 :** జగిత్యాల రూరల్ మండలంలోని హబ్సీపూర్ గ్రామానికి చెందిన కారం సర్సయ్య ఇటీవలే మలేషియాలో మృతి చెందగా వారి కుటుంబాన్ని గురువారం జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మలేషియాలో ఉపాధి పొందుతూ కారం నర్సయ్య మృతి చెందగా, అతని మృతదేహాన్ని సాధ్యమైంత త్వరగా స్వగ్రామానికి రప్పించేందుకు గల్ఫ్ బోర్డు సభ్యులతో, ఎంబసీ అధికారులతో మాట్లాడి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట నాయకులు ముస్కు నారాయణ, రాజేశ్వర్ రెడ్డి, గడ్డం నారాయణ రెడ్డి తదితరులున్నారు.

## రేణుక ఎల్లమ్మ తల్లి గుడి నిర్మాణ పరిశీలన



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 15 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో స్థానిక గౌడ సంఘం ఆధ్వర్యంలో రాజస్థాన్ కు చెందిన నల్లరాతి తో నిర్మిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి గుడి నిర్మాణాన్ని గురువారం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు సందర్శించారు. ఈ ప్రాంతంలో ఎక్కడ లేని విధంగా నల్ల రాయితో గుడి నిర్మాణాన్ని స్థానిక గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్నారు. గౌడ సంఘం నిధులతో పాటు దాతల ఆర్థిక సహాయాన్ని కూడా కోరుతున్నారు. ఆలయ నిర్మాణం పనులను గౌడ సంఘం ప్రతినిధులు పందిళ్ళ లింగం గౌడ్, గంట బాలా గౌడ్ పర్యవేక్షిస్తున్నారు. ఆలయ నిర్మాణ పనులను కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు సాహెబ్, నాయకులు వంగ గిరిధర్ రెడ్డి బండారి బాల్రెడ్డి గంట వెంకటేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన సరస్వతీ పుష్కరాలు

**-స్నానమాచరించిన భక్తులు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (కాళేశ్వరం)మే 15 :** మంథని నియోజకవర్గం లోని కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వద్ద గల త్రివేణి సంగమంలో సరస్వతి పుష్కరాలు గురువారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి.కాళేశ్వరం త్రివేణి సంగమం వేద మంత్రోఛ్చారణలతో మారు మ్రోగింది. దక్షిణాది రాష్ట్రాల్లోనే ఏకైక క్షేత్రం అంతర్వాహినిగా ప్రవహిస్తున్న సరస్వతి సంగమంలో ఉదయం 5.44 నిమిషాలకు పుష్కరాలు లాంఛనంగా ప్రారంభం అయ్యాయి. గురువారం వేకువ జామునే త్రివేణి సంగమ తీరాన సరస్వతి నదికి పుష్కరుడిని ఆహ్వానించే కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. త్రివేణి సంగమ క్షేత్రం, త్రిలింగ క్షేత్రం అయిన కాళేశ్వరం అత్యంత అరుదైన ఘట్టానికి వేదికగా నిలిచింది. ఇప్పటి వరకూ సాంప్రాదాయానికే పరిమితమైన సరస్వతి పుష్కరాలు ఈ సారి అధికారికంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది.

**గణపతి పూజతో...**

గోదావరి, ప్రాణహిత నదులు కలిసిన చోట అంతర్వాహినిగా సరస్వతి నది ఉద్భవించిన ప్రాంతంలో గురువారం ఉదయం 5.44 గంటలకు సరస్వతి పుష్కరాలు ప్రారంభం అయ్యాయి. గోదావరి పుష్కరాల సమయంలో (వీఐపీ ఘాట్) సరస్వతి ఘాట్ లో సరస్వతి నది పుష్కరాలను నిర్వహిస్తున్నారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ఆయన సతీమణీ దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, హై కోర్టు న్యాయమూర్తి సూరపల్లి నంద, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ట్రేడింగ్ కార్పోరేషన్ ఛైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డిలతో పాటు పలువురు ప్రముఖులు త్రివేణి సంగమ క్షేత్రంలో సరస్వతి పుష్కర వేడుక ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. విఘ్నాధిపతి అయిన విఘ్నేశ్వరునికి తొలి పూజలు చేసిన తరువాత సరస్వతి నది పుష్కర మహోత్సవ వేడుకలకు అంకురార్పరణ చేశారు.

**పీఠాధిపతిచే...**

అత్యంత అరుదైన సరస్వతి పుష్కరాల సందర్భంగా త్రివేణి సంగమంలో పుష్కర స్నానలను కూడా నిర్వహించారు. శ్రీ గురుమదానానంద సరస్వతి పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి పుష్కర స్నానాలు ప్రారంభించారు. ఈ సందర్భం గా సరస్వతి నదికి ప్రత్యేక పూజలు నిర్వహించారు వేద పండితులు. అనంతరం శ్రీ కాళేశ్వర, మక్తీశ్వర స్వామి, శ్రీ శుభానంద దేవి, సరస్వతి మాత ఆలయాలను ప్రముఖులు సందర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడు తూ పుష్కరాలు నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ నేతృత్వంలోని జిల్లా యంత్రాంగం గత కొన్ని రోజులుగా అవిశ్రాంతంగా శ్రమించి భక్తులకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి. పుష్కర స్నానాలు ఆచరించి చదువుల తల్లి సరస్వతి మాతా అశీస్సులు పొందాలని సూచించారు.



# ఆపదలో ఉన్న వారిని ఆదుకుందాం

**-హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షుడు నారగోని సతీష్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 15 :** ఆపదలో ఉన్న వారిని ఆదుకునే బాధ్యత మనందరిపై ఉందని హెల్పింగ్ హాండ్స్ కమాహాండ్స్ అధ్యక్షుడు నారగోని సతీష్ గౌడ్ కోరారు. కమాన్ పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని పిల్లి పలేకు చెందిన ముక్కెర వైష్ణవి యువర్ వ్యాధితో బాధపడుతూ ఆస్పత్రిలో చేరిందని సతీష్ పేర్కొన్నారు. వైష్ణవి తల్లిదండ్రులు వెంకటేష్ తమ కూతురుకి ప్రాణ బిక్ష పెట్టాలని ఆదుకోవాలని హెల్పింగ్ హాండ్స్ వారిని కోవడం జరిగిందని సతీష్ పేర్కొన్నారు. కూలి నాలి చేసుకుంటూ బతికే వైష్ణవి తల్లిదండ్రులకు రెక్కాడితే కానీ డొక్కాడని వీరికి ఆస్పత్రిలో నాలుగు లక్షల రూపాయలు ఖర్చుపెట్టి అప్పుల పాలయ్యారని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఆమె లివర్ వ్యాధితో బాధపడుతూ ఆసుపత్రిలో చేరిందని దినదినం ఖర్చుతో కూడుకున్న ఆస్పత్రిలో ఆమెను ఆదుకునే బాధ్యత మనందరిపై ఉందని దాతలు 9985225656 నారగోన సతీష్ గూగుల్ పే మరియు ఫోన్ పే కు పంపించాలని కోరారు. ప్రస్తుతం ఆస్పత్రిలో చేరి పోవడంతో వారికి ఖర్చులు దినదినం పెరిగిపోవడంతో దాతల సహాయం కోరుతున్నారని సతీష్ పేర్కొన్నారు. వెంకటేష్ కు ఇద్దరు కూతుర్లలో పెద్ద కూతురైన వైష్ణవికి ఈ వ్యాధి సోకిందని దీంతో ఆ కుటుంబం ఆందోళన పరిస్థితి నెలకొంది అని పేర్కొన్నారు. ఆస్పత్రిలో చికిత్స ఖర్చుల కొరకు ప్రతి దాత ముందుకు రావాలని ఆయన పేర్కొన్నారు.నా కూతురుకు ప్రాణ బిక్షపెట్టండి నా కూతురైన వైష్ణవి ని ఆదుకొని ప్రాణభిక్ష పెట్టాలని వైష్ణవి తండ్రి వెంకటేష్,తల్లి కోరారు.తమ పేద కుటుంబమైన తమకే బతుకు భారంగా మారిందని పెద్ద ఖర్చులు పెట్టాలంటే మాకు తలకించిన భారం అవుతుందని దయచేసి దాతలు ముందుకు వచ్చి ఆదుకోవాలని కోరారు.




### పారదర్శకంగా నిరు పేదలను

# యువ వికాసం లబ్ధిదారులుగా ఎంపిక చేయాలి

**-జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**-మే 20 లోపు లబ్ధిదారుల వివరాలను ఎంపీడీవోలు సమర్పించాలి**

**-రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 15 :** జిల్లాలో పారదర్శకంగా నిరు పేదలను యువ వికాసం లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ రాజీవ్ యువ వికాసం పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, సిరిసిల్ల జిల్లాలో రాజీవ్ యువ వికాసం క్రింద మనకు 36 వేల 819 దరఖాస్తులు వచ్చాయని, వీటిని మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు పరిశీలించి 30 వేల 627 దరఖాస్తులను బ్యాంకులకు ఫార్వర్డ్ చేశామని , 6 వేల 192 దరఖాస్తులను వివిధ కారణాల చేత తిరస్కరించామని అన్నారు. బ్యాంకులు 30 వేల 627 దరఖాస్తుదారుల బ్యాక్ గ్రౌండ్ స్ర్కూట్ ని పూర్తి చేశాయని తెలిపారు. గంభీర్ రావు పేట మండలంలో దళారులు యువ వికాసం పథకం క్రింద యూనిట్ ఇప్పిస్తామని ప్రజల నుంచి డబ్బులు తీసుకుంటున్నట్లు సమాచారం అందుతుందని, పారదర్శకంగా యువ వికాసం యూనిట్ల ఎంపిక జరుగుతుందని ఎవరు డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. సిరిసిల్ల జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పారదర్శకంగా జరిగిందని, అదేవిధంగా ప్రభుత్వ నియమ నిబంధనలను పాటిస్తూ నిరుపేదలకు ప్రథమ ప్రాధాన్యత కల్పిస్తూ పారదర్శకంగా వికాసం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. దళారుల ఒత్తిడి లేకుండా పేదలకు మాత్రమే పథకం అందాలని, ఎక్కడైనా అనర్హులకు చేరితే సమానత అధికారులపై కూడా చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజలను మోసగిస్తున్న దళారుల పట్ల కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జాగ్రత్తగా ఉండాలని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ శేషాద్రి, ఎల్ డి ఎం మల్లికార్జున్, మైనార్టీ వెల్ఫేర్ అధికారి భారతి బీసీ వెల్ఫేర్ అధికారి రాజ మనోహర్ ఈ.డి.ఎస్సీ కార్పొరేషన్ స్వప్న, ఎం.పి.డి.ఓ.లు , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### పెద్దమ్మ గుడి నిర్మాణానికి

# పదివేల ఆర్థిక సహాయం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 15 :** కమాన్ పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని పిల్లి పల్లెలో నిర్మించిన ముదిరాజుల ఆరాధ్య దైవమైన శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణానికి సుందరం ఫౌండేషన్ ఫౌండర్, మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి విరాళం కమాన్పూర్ గ్రామపంచాయతి పరిధిలోని పిల్లిపల్లెలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి సుందరం ఫౌండేషన్ ఫౌండర్, కమాన్ పూర్ మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి ఈరోజు Rs.10564/-(పది వేల ఐదు వందల అరువై నాలుగు) రూపాయల నగదును దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేశారు. ఇక ముందు ఏ కార్యక్రమాలు చేసినా ఆగ్రామ ఎంపీటీసీగా సుందరం ఫౌండేషన్ ఫౌండర్గా తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు అందిస్తానని సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి ఈ సందర్భంగా తెలియజేసారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పిల్లి శేఖర్, మాజీ ఉప సర్పంచ్ పిల్లి రాజు, మాజీ వార్డ్ మెంబెర్ పిట్టల తిరుపతి, దేవునూరి చంద్రమౌళి, ఈర్ల రాయలింగు, చొప్పరి సదయ్య, పిట్టల బాలకృష్ణ, రాచకొండ శ్యామ్ మరియు కమిటీ సభ్యులతో పాటు తదితరులు పాల్గొన్నారు.